ప్రజాశక్తి

శనివారం 1 జులై 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

నేటి నుండి రైతు బజార్లలో సబ్సిడీపై టమాటాలు

▸ 8లో

విద్యుత్ భారాల రద్దు కోసం ధర్నాలు

(వార్తలు 4, 5 పేజీల్లో)

ఆహ్వానము

ప్రజాశక్తి

డాక్టర్స్ డే సందర్భంగా

వైద్య రంగ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ

మరియు

ఉచిత వైద్య శిబిరం

వేదిక : సుందరయ్య విజ్ఞాన కేంద్రం, పాత బస్టాండ్ సెంటర్, కూరగాయల మార్కెట్ ప్రక్కన సత్తెనపల్లి.

తేది : 1-7-2023 శనివారం ఉదయం 9 గంటలకు

సభాధ్యక్షులు : శ్రీ జి.శివరామకృష్ణ జనరల్ మేనేజర్, ప్రజాశక్తి.

విశిష్ట అతిథి :

శ్రీ లోతేటి శివశంకర్ గారు, I.A.S., జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, పల్నాడుజిల్లా.

ముఖ్య అతిథులు :

శ్రీ జి.శోభారాణి గారు, D.M.H.O., పల్నాడుజిల్లా.

శ్రీ కె.షమ్మి గారు, మున్సిపల్ కమిషనర్, సత్తెనపల్లి.

శ్రీ బి.ఆదినారాయణ గారు, D.S.P. సత్తెనపల్లి.

శ్రీ వి.కృష్ణయ్య గారు, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు.

శ్రీ పొట్టి సూర్యప్రకాశరావు గారు, కన్వీనర్, సుందరయ్యవిజ్ఞాన కేంద్రం, సత్తెనపల్లి.

శ్రీ పిన్నమనేని పాములయ్య గారు సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఉచిత న్యాయ సలహా కేంద్ర నిర్వాహకులు

శ్రీ గుంటూరు విజయకుమార్ గారు, పల్నాడు విజ్ఞానకేంద్రం ఛైర్మన్

శ్రీ చుక్కా శంకరరావు గారు, ఎడివిటి జిల్లా ఇన్‌ఛార్జి

శ్రీ ఎన్.కృష్ణ గారు, డివిజన్ ఇన్‌ఛార్జి, సత్తెనపల్లి, పల్నాడుజిల్లా

ఆహ్వానము

ప్రజాశక్తి

డాక్టర్స్ డే సందర్భంగా

వైద్య రంగ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ

మరియు

ఉచిత వైద్య శిబిరం

వేదిక : ది సెంట్రల్ పబ్లిక్ స్కూల్, 4/19 బ్రాడీపేట, గుంటూరు.

తేది : 1-7-2023 శనివారం ఉదయం 9 గంటలకు

సభాధ్యక్షులు :

శ్రీమతి బి.సుధాకిరణ్, ప్రజాశక్తి జిల్లా కన్వీనర్, గుంటూరు

వైద్యశిబిరం ప్రారంభకులు :

డా॥ ఎ.శ్రావణబాబు గారు, M.B.B.S., D.Ch., వైద్యఆరోగ్య శాఖాధికారి, గుంటూరుజిల్లా.

ఆత్మీయ అతిథులు :

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు గారు, M.L.C., గుంటూరు, కృష్ణాజిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం

శ్రీ బి.తులసీదాస్ గారు, ఎడిటర్, ప్రజాశక్తి.

శ్రీ పాశం రామారావు గారు, సి.పి.ఐ.(ఎం) గుంటూరుజిల్లా కార్యదర్శి

శ్రీ కె.నళినీకాంత్ గారు, సి.పి.ఐ.(ఎం) గుంటూరు నగర కార్యదర్శి

శ్రీ జి.శివరామకృష్ణ గారు, జనరల్ మేనేజర్, ప్రజాశక్తి

శ్రీ కానాల సుధీర్ గారు, ప్రజాశక్తి సిటీ ఇన్‌ఛార్జి, గుంటూరు

- ప్రజాశక్తి సాహితీ సంస్థ, గుంటూరుజిల్లా.

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న అంబటి రాయుడు

కొలకలూరులో క్రికెటర్ అంబటి రాయుడు

ప్రజాశక్తి-తెనాలి

ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు అంబటి రాయుడు శుక్రవారం మండలంలోని కొలకలూరులో పర్యటించారు. ఇటీవల క్రికెట్ కెరీర్‌కు గుడ్‌బై చెప్పిన ఆయన పలు ప్రాంతాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తొలుత గ్రామంలోని శివాలయాన్ని సందర్శించారు. అనంతరం ఖాజీపేటలోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి అక్కడ రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే ప్రాంతంలో చేతివృత్తిదారులైన శాలివాహనులను కలిసి వారి జీవన విధానాన్ని తెలుసుకున్నారు. వృత్తి పరంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. మధ్యాహ్నం జెడ్‌పి పాఠశాలకు వచ్చిన ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వపరంగా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, దానిపై వారి స్పందనను తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి పాఠశాల్లోనే మధ్యాహ్న భోజనం చేశారు. ఆయనతో ఫొటోలు దిగేందుకు విద్యార్థులు, క్రికెట్ అభిమానులు, స్థానికులు పోటీపడ్డారు.

పోలీసులతో మాట్లాడుతున్న మాజీ మంత్రులు రాజేంద్ర, పుల్లారావు

బస్సు యాత్రకు పోలీసుల బ్రేకుతో ఉద్రిక్తత

ప్రజాశక్తి - అచ్చంపేట

టిడిపి చేపట్టిన బస్సు యాత్రకు కొత్తపల్లిలో అనుమతులు లేవంటూ పోలీసులు అచ్చంపేట మాదిపాడు రోడ్డులో జడ్పీ కాంప్లెక్స్ వద్ద శుక్రవారం బారికేడ్లు ఏర్పాటు చేశారు. సాయంత్రానికి యాత్ర క్రోసూరు నుండి వేల్పూరు వద్దకు రాగానే గజమాలతో టిడిపి నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడనుండి అచ్చంపేటకు చేరుకొని కొత్తపల్లి వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో టిడిపి జిల్లా అధ్యక్షుడు జీవి ఆంజనేయులు, మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ రోడ్డుపై బైఠాయించారు. కొంతసేపు ఉద్రిక్తత అనంతరం అక్కడనుండి పెదపాలెంలో జరిగే బహిరంగ సభకు యాత్ర వెళ్లింది. మరోవైపు బారికేడ్ల ఏర్పాటుతో వాహనదారులు, బాటసారులు ఇబ్బంది పడ్డారు.

పిహెచ్‌సిలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వైద్య సేవలు కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, సమయపాలన పాటించాలని వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే

శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికను, రికార్డులను, అందిస్తున్న సేవలను పరిశీలించారు. తొలుత గ్రామంలో పర్యటించారు. వైసిపి నాయకులు కల్లి సుబ్బారెడ్డి తల్లి రామతీర్థమ్మ సంస్మరణ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జెడ్‌పిటిసి పి.ఒబుల్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పి.రవీంద్రబాబు, మాజీ సర్పంచ్ పి.చక్రారెడ్డి, విఆర్‌ఒ పి.సుబ్బారెడ్డి, వైద్యాధికారి డాక్టర్.స్వాతి పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశంలో సమస్యల ఏకరువు

ప్రజాశక్తి-తెనాలి

కౌన్సిల్‌లో కౌన్సిలర్ల వాదోపవాదాలు

అధ్యక్ష స్థానంలో చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నశీం

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు వార్డులో సమస్యలపై ఏకరువు పెట్టారు. అధికారుల సమాధానాలతో తృప్తి చెందని ప్రతిపక్షంతో అధికార పక్ష కౌన్సిలర్లు వాదోపవాదాలకు దిగారు. ఓవైపు సంబంధిత అధికారుల గైర్హాజరుపై ఆగ్రహించిన చైర్‌పర్సన్ వార్డులో సమస్యలు పరిష్కరిస్తామని బదులివ్వటంతో సమావేశం ముగిసింది. పురపాలక సంఘం కౌన్సిల్ హాల్లో శుక్రవారం ఉదయం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నశీం అధ్యక్షతన జరిగిన సమావేశంలో తొలుత 27వ వార్డు కౌన్సిలర్ బోయపాటి ఆరుణ తన వార్డులో సమస్యలను ప్రస్తావించారు. కాల్వలు పాడయ్యాయని, మరమ్మతులు చేయాలని 22 నెలల క్రితం కౌన్సిల్‌కు తెలియజేసినా పట్టించుకోలేదని, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం సగంలో వదిలేశారని ప్రశ్నించారు. నెలరోజుల్లో పెండింగ్ పనులను పూర్తి చేస్తామని చైర్‌పర్సన్ బదులిచ్చారు. చంద్రబాబు నాయుడు కాలనీ రాజీవ్ గృహకల్ప వద్ద డ్రెయినేజ్ వ్యవస్థ దెబ్బతిందని, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికార పార్టీకి చెందిన 23, 24 వార్డుల కౌన్సిలర్లు తోక శిరీష, పెదలంక లక్ష్మీలావణ్య కోరారు. కౌన్సిలర్లు ఎ.కోటయ్య, జి.కోటేశ్వరరావు కూడా సమస్యలను ఏకరువు పెట్టారు.

సింగిల్ టెండర్ల ఆమోదంపై టిడిపి అభ్యంతరం

పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి సింగిల్ టెండర్ ఆమోదంపై కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు పసుపులేటి త్రిమూర్తి అభ్యతరం వ్యక్తం చేశారు. దీనిపై ఎంఇ నాగమల్లేశ్వరరావు స్పందించి, ఆన్‌లౌన్‌లో టెండర్ ప్రక్రియ జరగుతుందని, ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. అయితే సింగిల్ టెండర్ వచ్చిన వాటిని కౌన్సిల్ ఆమోదం కోసం ప్రతిపాదించామన్నారు. సింగిల్ టెండరు రద్దు చేసి, తిరిగి టెండర్లు పిలవ వచ్చుగదా? అని త్రిమూర్తి ప్రశ్నకు, ఆ అధికారం తమకు లేదంటూ ఎంఇ బదులిచ్చారు. ఈనేపథ్యంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య వాదోపవాదాలు జరిగాయి.

ఎఇ రాజు గైర్హాజరుపై చైర్‌పర్సన్ ఆగ్రహం

కౌన్సిల్ సమావేశంలో వార్డుల్లో పనులు జరగటం లేదని ఓ వైపు అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు ఏకరువు పెడుతున్న సమయంలో ఆ వార్డుకు సంబంధించిన ఏఈ రాజు ఎక్కడని చైర్‌పర్సన్ ప్రశ్నించారు. సెలవు పెట్టారని డీఈ చెప్పటంతో ఆమె ఆగ్రహించారు. నెలలో ఒక్క రోజు సమావేశానికి కూడా హాజరు కాకపోతే ఎలా? ఆయన పరిధిలోనే ఎక్కువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, అతన్ని పురపాలక సంఘం నుంచి పంపించి వేయాలని అధికారులను ఆదేశించారు.

రోడ్డు విస్తరణ బాధితులకు టిడిఆర్ బాండ్లు

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో రోడ్ల విస్తరణ వేగంగా జరుగుతుందని, విస్తరణకు సహకరిస్తున్న స్థానికులకు నష్టపరిహారం, టిడిఆర్ బాండ్ల పంపిణీ కూడా వెంటనే చేయడం జరుగుతుందని మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు తెలిపారు. శుక్రవారం ఏ.టి అగ్రహారం రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారికి ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌తో కలిసి టి.డి.ఆర్ బాండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుగుంట నుండి ఏ.టి అగ్రహారం జీరో లైన్ వరకు 1.19 కిలోమీటర్లు 80 అడుగుల వెడల్పుతో రోడ్డు విస్తరణ జరుగుతోందని, విస్తరణలో ప్రభావితం అవుతున్న 210 నిర్మాణాలకు రూ.7 కోట్లు నష్టపరిహారం అంచనా వేయగా ఇప్పటికే 4.60 కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. టిడిఆర్ బాండ్ల కోసం 72 ఎండార్స్మెంట్ ఇవ్వగా రిజిస్టర్ డాకుమెంట్స్ ప్రతులు ఇచ్చిన 21 మందికి టి.డి.ఆర్ బాండ్లు పంపిణీ చేశామన్నారు. మిగిలిన వారికీ త్వరలో అందిస్తామన్నారు. విస్తరణలో భాగంగా ఇరువైపులా సిసి డ్రెయిన్లు, కల్వర్టులు, పీకలవాగులోకి కనెక్షన్ డ్రెయిన్లు కూడా నిర్మాణం పూర్తి అయ్యిందన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు ఎ.వెంకటరెడ్డి, ఎ.పద్మావతి, ఎ.సంతోష్, షేక్ రోషన్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఏసిపి అశోక్ కుమార్, డిఇ రమేష్‌బాబుపాల్గొన్నారు.

అవుట్‌ఫాల్ డ్రెయిన్ల నిర్వహణ పక్కాగా ఉండాలి..

వర్షా కాలంలో నగరంలో అవుట్‌ఫాల్ డ్రైన్ల నిర్వహణ పక్కాగా ఉండాలని మేయర్ అన్నారు. 45వ డివిజన్‌లో పర్యటించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొరిటపాడు వాకింగ్ ట్రాక్, గౌతమి నగర్ ప్రాంతాల్లో పర్యటించి తాగునీటి సమస్య, పారిశుధ్య సమస్యలపై స్థానికులతో మాట్లాడారు. గౌతమీ నగర్ 5వ లైన్‌లో అవుట్‌ఫాల్ డ్రైన్ సమస్య ఉందని, మురుగునీటి పారుదల లేక గృహాల వద్దనే మురుగునీరు ఉండటం వల్ల స్థానికంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. మేయర్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, డ్రైన్ నిర్మించే సమయంలో స్థానిక ప్రజలకు సమస్య లేకుండా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వై.మారుతి లింగారెడ్డి, జిఎంసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభలు కూలి ముగ్గురి పరిస్థితి విషమం

ప్రజాశక్తి - వినుకొండ : వినుకొండ ఘాట్ రోడ్డు వద్ద వైసిపి శ్రేణులు తొలి ఏకాదశి సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ కూలి ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈపూరు మండలానికి చెందిన నాయకులు దీన్ని ఏర్పాటు చేయగా గురువారం అర్ధరాత్రి ఈదురుగాలులు వీచడంతో ప్రభ కూలి అక్కడున్న వారిపై ఇనుప ఫ్రేములు పడి పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వినుకొండ పట్టణానికి చెందిన రోడ్డ అంజిరెడ్డి కుమార్తె తేజస్విని, నూజెండ్ల మండలం లింగముక్కపల్లికి చెందిన ముసిరిక నాగేశ్వర్‌రెడ్డి, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం నాయుడుపాలేనికి చెందిన శివరాం తీవ్రంగా గాయడ్డారు. తేజస్విని, నాగేశ్వర్‌రెడ్డికి వెన్నెముక, కాళ్లు దెబ్బతిన్నాయని, శివరామ తలకు తీవ్ర గాయమైందని, వీరు గుంటూరులోని ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా పరిస్థితి విషయమంగా ఉందని బంధువులు తెలిపారు. వీరితోపాటు పలువురు గాయాలతో ఆస్పత్రుల్లో చేరారు. ఇదిలా ఉండగా 10 భారీ విద్యుత్తు ప్రభలకు అనుమతులు ఇచ్చిన అధికారులు వాటివద్ద రక్షణ చర్యల పర్యవేక్షణలో విఫలం కావడమే ప్రమాదానికి కారణమనే విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు బాధ్యత వహించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

250 మందికి పైగా 'వేద' వైద్య సేవలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని వేద హాస్పిటల్ అధినేత డాక్టర్ నవులూరి క్రాంతి కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రొంపిచర్ల మండలం రెడ్డిపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించగా శిబిరాన్ని వైసిపి నాయకులు పి.వెంకటరెడ్డి ప్రారంభించారు. అనంతరం 250 మందికి పైగా వైద్య పరీక్షలు చేసిన మందులు అందించారు. డాక్టర్ క్రాంతికుమార్‌రెడ్డి మాట్లాడుతూ శిబిరానికి వచ్చిన వారికి ఇంకా అవసరమైన మరిన్ని పరీక్షలను తమ హాస్పటల్లో ఉచిత ఓపీ, పరీక్షలు, మందుల్లో రాయితీ ఇస్తామని చెప్పారు. ఇటీవల పల్నాడు రోడ్డులో పాలకేంద్రం ఎదురుగా స్థాపించిన తమ హాస్పిటల్‌లో తలనొప్పి, గుండె సమస్యలు, ఆయాసం, ఉబ్బసం, టిబి, నెమ్ము, ఫిట్స్, పక్షవాతం రక్తహీనత వంటి దీర్ఘకాలిక సమస్యలు కరోనా, టైఫాయిడఖ, మలేరియా, కలరా, కామెర్లు మెదడువాపు వ్యాధులకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ధరల్లో అందిస్తున్నట్లు చెప్పారు. అత్యవసర కేసులకు 24 గంటలు ఐసియు, వెంటిలేటర్, ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ ల్యాబ్, ఫార్మసీ నిపుణుల పర్యవేక్షణలో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. రానున్న రోజులలో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట నవత ఫ్యాన్సీ అధినేత అంజిరెడ్డి, స్థానికులు బి.సైదులురెడ్డి పాల్గొన్నారు.

కంది పంటను సాగు చేయండి : జెసి

ప్రజాశక్తి - రాజుపాలెం

జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద మండలంలోని గణపవరంలో కంది పంట సాగు, చిరు దాన్యాల సాగు విస్తీర్ణం పెంపుపై శుక్రవారం అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పల్నాడు జిల్లా జెసి ఎ.శ్యాంప్రసాద్ మాట్లాడుతూ రైతులు అందరూ పత్తి పంటకు ప్రత్యమ్యాయంగా కంది పంటను ప్రధాన పంట గాను, అంతర పంట గాను, వరి, ప్రత్తి, మిరప గట్ల మీద కూడా కంది పంటను సాగు చేయాలని చెప్పారు. తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించొచ్చన్నారు. కంది పంటకు ప్రభుత్వం మంచి మద్దతు ధర ప్రకటించిందని చెప్పారు. రైతులు అందరూ తమకు వున్న కొంత భూమిలో మంచి పోషక విలువలున్న రాగులు, కొర్రలు, సామలు, వరిగలు సాగు చేసుకోవాలని చూచించారు. ప్రతి కౌలు రైతు గుర్తింపు కార్డు పొందాలని, ఈ-క్రాప్‌లో పంట నమోదు చేసుకోవాలని చెప్పారు. గుర్తింపు కార్డులుంటే ప్రభుత్వం అందించే పథకాలు, రాయితీలు వర్తిస్తాయన్నారు. కౌల్దార్లకు భూ యాజమానులు సహకరించాలని కోరారు. క్రోసూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.హనుమంత్రావు మాట్లాడుతూ అన్ని రైతు భరోసా కేంద్రాల్లో నూరుశాతం రాయితీపై కంది ఎల్‌ఆర్‌జి-52 రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, సిబ్బందిని సంప్రదించి తీసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి రాజేశ్వరి చంద్రమౌళి, ఏవో పి.వెంకట నర్సయ్య, సర్పంచ్ వి.నాగ మల్లేశ్వరరావు, ఎంపిటిసి ఎం.నందనం, డైరెక్టర్ బి.వెంకటేశ్వర్లు, బి.బాబు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు కె.సునీలా కుమారి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని మార్కాపురం రోడ్డు రంజిత్ బాబా వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈపూరు మండలం అగ్ని గుండాల గ్రామానికి చెందిన షేక్ మీరావలి (33) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రున్ని స్థానికుల సహాయంతో వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరుకు తరలిస్తుండగా ఉప్పలపాడు వద్ద మృతి చెందాడు. తొలి ఏకాదశి పండుగ తిరునాళ్ల సందర్భంగా మీరావాలి కుటుంబ సభ్యులతో తన మేనత్త గ్రామం నూజెండ్ల మండలం సీతారామపురం వచ్చారు. గురువారం రాత్రి వినుకొండలోని వెల్లటూరు ఘాట్ రోడ్డు వద్ద జరిగిన తిరుణాళ్లను తిలకించి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టిన ప్రమాదంలో మృతి చెందారు. మీరావలికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. వినుకొండ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వేగం ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన ఘటన రొంపిచర్ల మండలంలోని మునమాక గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన షేక్ కరీంసా (28) ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నారు. ఆ గ్రామానికి చెందిన రైతుల పొలాలను ట్రాక్టర్‌తో దున్ని ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలో గల కొండకావూరు కాలువ మేజర్ వద్దకు రాగానే అదుపుతప్పి కాలువలో దూసుకుపోయి బోల్తా పడింది. ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ కరీంసా (28) ట్రాక్టర్ పడ్డటంతో ఊపిరాడక అక్కడక్కడికే మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. కాగా మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

ఉపాధి హామీ కూలి మృతి

ప్రజాశక్తి - కొల్లిపర

రోడ్డు ప్రమాదంలో ఉపాధి హామీ కూలి మృతి చెందిన ఘటన శుక్రవారం కొల్లిపర మండలం మున్నంగి గ్రామంలో నెలకొంది పోలీసుల కథనం మేరకు మున్నం గి గ్రామానికి చెందిన రావూరి సుబ్బారావు (50) శుక్రవారం ఉద యం ఉపాధి పనులు ముగించు కొని సైకిల్ పై ఇంటికి వెళుతుం డగా వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. సంఘటన స్థలంలోని సుబ్బారావు మృతి చెందాడు. ఉపాధి కూలీలు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భిస్తున్నట్లు ఎస్ఐఆర్ రవీంద్రారెడ్డి తెలిపారు.

మున్నంగిలో మృతి చెందిన కూలీ సుబ్బారావు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు పరిస్థితి విషమం

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని మార్కాపురం రోడ్డు గొర్రెల మండి వద్ద గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. చేజర్లకు చెందిన ఎర్రబోలు శ్రీను గురువారం రాత్రి వినుకొండలో తిరునాళ్లకు వెళి.. అక్కడి నుంచి వ్యక్తిగత పనులపై ద్విచక్ర వాహనంపై మార్కా పురం రోడ్డు వైపు వెళ్తుండగా గొర్రెల మండి వద్ద ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొట్టింది.గుంటూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొదుతున్న అతని విషమంగా ఉన్నట్లు సమాచారం.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 31,118
మిర్చి ఎగుమతి	: 34,259
మిర్చి నిల్వ	: 16,268

మిర్చి ధరలు

రూపాయలలో

334	11,000 - 23,500
నెం.5	10,000 - 20,000
273	18,500 - 22,500
341	10,000 - 23,800
4884	9,000 - 18,500
నాన్ ఎసి	
తేజ	10,000 - 24,600
బడిగి	12,000 - 25,500
దేవనూరు డీలక్స్	13,000 - 16,000
తాలుకాయలు	5,000 -14,000
ఎసి	
334	15,000 - 23,000
341	13,000 - 19,500
తేజ	14,000 - 24,800
బడిగి	16,000 - 23,000
తాలుకాయలు	6,500 -13,000

చిట్ నిర్వాహకురాలికి మూడేళ్ల జైలు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

చిట్ లైసెన్స్ లేకపోయినా ఉన్నట్లుగా మాయమాటలు చెప్పి, చిట్టీదారుల నుంచి డబ్బులు అధిక సంఖ్యలో వసూలు చేసి, తిరిగి చెల్లించకుండా మోసం చేసిన కేసులో బాపట్లకు చెందిన గరిక నాంచారమ్మకు మూడేళ్ల జైలు, రూ.5500లు జరిమానా విధిస్తూ గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి పార్థసారథి శుక్రవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం బాపట్ల పరిసర ప్రాంతాలకు చెందిన ఎక్కువ మంది చిట్‌దారుల నుంచి బాపట్ల పట్టణానికి చెందిన నాంచారమ్మ, అమె భర్త చంద్రయ్య, కుమారులు బాలు, రవి, అల్లుడు కట్టా సాంబయ్య లైసెన్స్ లేకుండానే, ఉందని చిట్‌దారులకు మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేశారు. అందులో కొందరు చిట్ టైమ్ పూర్తి అయినప్పటికీ డబ్బులు చెల్లించకపోవటంతో వారిని ప్రశ్నించగా, మీకు ఎక్కువ వడ్డీ కలిపి ఇస్తామని మాయ మాటలతో కాలం గడుపుతూ వచ్చారు. దీంతో బాపట్ల రైలుపేటకు చెందిన దాసరి రామ్మోహనరావు ఈ మోసంపై బాపట్ల టౌన్ పోలీసు వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సి.ఐ రామారావు విచారణ చేశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన సిఐ ఆంజనేయులు కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ప్రస్తుతం ఉన్న సిఐ కృష్ణయ్య కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. కోర్టు కానిస్టేబుల్ యార్లగడ్డ ప్రసాద్ సాక్షుల్ని ప్రవేశపెట్టటంలో చొరవ చూపించారు. కేసు విచారణకు ముందే రెండో ముద్దాయి గరిక చంద్రయ్య మరణించాడు.కేసు రుజువు కావటంతో నాంచారమ్మకు మూడేళ్ల జైలు, జరిమానా విధిస్తూ, మిగిలిన వారిపై కేసు రుజువు కాకపోవటంతో వారిపై కేసు కొట్టివేశారు. ప్రాసిక్యూషన్ తరపున అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ సికా బెనర్జీ సాక్షులతో సాక్ష్యం నమోదు చేయించారు. ప్రస్తుతం ఉన్న ఏపిపి సిరాజుద్దీన్ కోర్టులో వాదనలు వినిపించారు.

అంతర్ జిల్లాల దొంగ అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పెదకాకాని పోలీసు స్టేషన్ పరిధిలో గత నెల మే 5వ తేదీన జరిగిన దొంగతనం కేసులో అంతర్ జిల్లాల నేరస్తుడు దేవరకొండ రాంబాబును అరెస్టు చేసినట్టు అదనపు ఎస్‌పి ఎ.శ్రీనివాసరావు తెలిపారు.పెదకాకాని పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఇంటి తాళాలు పగుల గొట్టి ఇళ్ళలో దొంగతనాలు చేస్తున్న రాంబాబునుంచి రూ. 10 లక్షల బంగారం స్వాధీనం చేసుకు న్నారు.

NAME CHANGE

I, INDLAMURI LAKSHMI MAHI PAVAN VINAY GOWTHAM S/O INDLAMURI MASTAN RAO R/O 13-108, KRISHNA CHAITANYA NAGAR, RAVIPADU, NARASARAOPET, GUNTUR, ANDHRA PRADESH, 522603 CHANGING MY NAME TO GOWTHAM INDLAMURI FOR ALL FUTURE PURPOSES.

Notice
IN THE COURT OF THE PRL.DIST.JUDGE::GUNTUR
I.A.No:81/2018 in A.S.No: /2018

Between:
Chirumamilla Ashok Babu ...Petitioner/ Appellant
AND
Jagarlamudi Chenchu Lakshmi & Another ....Respondents/Respondents

To,
R-2:Jagarlamudi Pavani,
D/o.Rama Krishna Rao, R/o.Flat No:104,
Bommarillu Apartment, 5 th lane,
Rajendra Nagar, Guntur, Guntur Dist.

పై నెంబరు I.A No:81/2018 లో2 వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:17-07-2023న ఉ.గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:17-07-2023

యార్లగడ్డ రవి,
పిటీషనర్/అప్పీలెంట్ తరపు అడ్వకేట్,
గుంటూరు.

Court Notice
IN THE COURT OF THE HON'BLE PRL.JUENIOR CIVIL JUDGE::PONNUR
I.A.No:375/2022 in O.S.No:122/2021

Between:
Shaik Karimulla ....Petitioner/Plaintiff
AND
Shaik Shakeer ....Respondent/Defendant
To,
Shaik Shakeer, S/o.Baba @ Dada,
(Shaik Fazal Furniture Shop),
R/o.Door No:210,Street No.100,Sharaf Bazar, Itukampadu Road, Opp.Amin Suppliers, Ponnur Mandal, Guntur Dist.

పై నెంబరు దావాలోని రెస్టోరేషన్ I.A.No: 375/2022 లో ప్రతివాది & రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:20-07-2023 ఉ.గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:20-07-2023

S.S.Mohammad,
S.Kotaiah,
Advocates for Petitioner,
Guntur.

ప్రకటన
మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఒ.యస్.నెం.92/2022

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పొన్నూరు రిప్రజెంటెడ్ బై బ్రాంచ్ మేనేజర్ ...వాది
మరియు
1.పరిటాల యూత్ బంగారు బాబు రైతుమిత్ర గ్రూప్, కొండముది. రిప్రజెంటెడ్ బై కన్వీనర్ కొమ్ము ప్రవీణ్ కుమార్, తండ్రి జాన్, కొండముది గ్రామము, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా.
3.కొమ్ము ప్రవీణ్ కుమార్, తండ్రి జాన్, కొండముది గ్రామము, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా.
5.కొమ్ము జాన్, తండ్రి అబ్రహం, కొండముది గ్రామము, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా.
6.కొమ్ము సురేష్ బాబు తండ్రి జాన్, కొండముది గ్రామము, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా.
...ప్రతివాదులు

పై నెంబరున, పై కోర్టులో వాది మీ పై దావా దాఖలు చేసుకొనగా, మీరు దావా సమను తీసుకొనక జాప్యం చేయుచున్నందున శ్రీ కోర్టువారు బహిరంగ ప్రకటన ద్వారా సమన్లు ఉత్తర్వు జారీచేసి మీరు హాజరు అగుటకు ది.06-07-2023 వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం.10-30 ని॥లకు మీరు సదరు కోర్టువారి యెదుట హాజరై స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి, నిర్ణయించెదరని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది:06-07-2023

ఇట్లు
పి.జయరాజు,
వాది తరపున న్యాయవాది,
పొన్నూరు, పొన్నూరు మండలం,
గుంటూరు జిల్లా.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...
Creditor I.P. 28 / 2023

Between :
1)ఉప్పలపాటి రామలింగయ్య
2)చంద్ర రాజేశ్వరరావు
3)మైనేని వెంకటేశ్వరరావు .... పిటీషనర్స్
మరియు
1)జమ్ముల పార్వతి
2)జమ్ముల సాయి ప్రవల్లిక
3)ద అఫిషియల్ రిసీవర్, గుంటూరు ...రెస్పాండెంట్స్

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనర్స్ క్రెడిటార్ ఐ.పి. దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు పిటీషన్ షెడ్యూలు ఆస్తులపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ది. 06-07-2023వ తేదీన ఉ॥10-30లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, మీ అడ్వకేట్ గారి ద్వారా గారి హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా కోరడమైనది. లేనియెడల సదరు పిటీషన్ మీ పరోక్షమునందు తీర్మానించబడును.

షెడ్యూలు

పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్, & సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ , నరసరావుపేట మున్సిపాలిటి వెలుపల, నరసరావుపేట రెవిన్యూ గ్రామ డి.నెం. 221 విస్తీర్ణం య.7.16 సెంట్లు మరియు డి.నెం. 219/1లో య.1.46 సెంట్లు, వెరసి మొత్తము య.8.62 సెంట్లులలో య.3.56 సెంట్లు, దగ్గర డోర్ నెం. 13-2-12, ప్రశాంతినగర్, ఎ-7, ప్లాట్ నెం. 20 గా గల 225 చ॥ గ॥కు సరియగు 188.12 చ॥ మీ॥ ఖాళీ స్థలమునకు హద్దులు.
తూర్పు : ఎ7, ప్లాట్ నెం. 19 - 67.6 అడు॥
దక్షిణం :కల్లం సుబ్బారెడ్డి ప్లాటు - 30 అడు॥,
పడమర : ఎ7, ప్లాట్ నెం. 21 స్థలము -67.6 అడు॥,
ఉత్తరం : 25 అడు॥ వెడల్పు గల రోడ్డు - 30 అడు॥

వాయిదా తేది :06-07-2023

బై కోర్టు ఆర్డర్
శ్రీ చంద్ర ఆంజనేయులు
పిటీనర్స్ తరుపు అడ్వకేట్,
నరసరావుపేట.

మహారాజశ్రీ నరసరావుపేట 13వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
ఐ.ఎ 757/2022 ఇన్ ఓ.యస్.56/2017

కందుకూరి అంజమ్మ ...పిటీషనరు/వాది
మరియు
1)వేములకొండ వెంకటేశ్వర్లు మరి కొందరు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
R6: మేకపోతుల శ్రీహరి తండ్రి సొమయ్య, వయస్సు 50సం॥
R7: మేకపోతుల ఆదిత్య తండ్రి శ్రీహరి, వయస్సు 24సం॥
R8: మేకపోతుల పృధ్వి తండ్రి శ్రీహరి, వయస్సు 21సం॥
R6 to R8 నివాసము: అప్సర ధియేటర్ వెనుక, రామాలయంవీధి, కొత్తపేట, నూజివీడు (పోస్టు), మండలం, ఏలూరు జిల్లా.
R9: కొండపి పద్మ భర్త వాసు, వయస్సు 27 సం॥, ఇ.నెం.25-236, దర్గా బజారు, సుబ్బయ్యతోట, చిలకలూరిపేట పోస్టు, మండలం, పల్నాడు జిల్లా.

పై దావాలోని 3వ ప్రతివాది మేకపోతుల సుబ్బులు చనిపోయినందున ఆమె వారసులైన రెస్పాండెంట్లు 6 నుండి 9 వరకు దావా చేర్పించమని పిటీషను దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యమును మన్నించమని కోరుచూ యిందలి పిటీషనులో ఎన్ని పర్యాయములు నోటీసులు పంపియున్ననూ, తీసికొననందున శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారము ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయటమైనది. వాయిదా ది.12-07-2023వ తేది ఉ॥10-30లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గాని, లేక మీ యొక్క ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానింపబడునని తెలియచేయటమైనది.

వాయిదా:12-07-2023

ఇట్లు
ముత్తవరపు శ్రీనివాసరావు,
అడ్వకేట్,
10-5-31, అరండల్‌పేట,
నరసరావుపేట-522601,
సెల్:9603037801,
పుల్లగూర శామ్యుల్ జాన్,
న్యాయవాది,
చిలకలూరిపేట,
సెల్:8886311119

వేలం ప్రకటన
మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఇ.పి.నెం.29/2019. ఓ.యస్.నెం.83/2016

ధూళిపాళ్ళ చంద్రయ్య. ...డీ.హెచ్.అర్
ఎదిరి
దాసరి జయంతి దేవి. ...జె.డి.ఆర్

పై నంబరు ఇ.పి.లో డి.హెచ్.ఆర్ కు జె.డి.ఆర్ చెల్లించవలసిన డిక్రీ బాకీ చెల్లించనందున ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పైకోర్టులో బహిరంగ వేలం ద్వారా విక్రయించుటకు కోర్టువారు ఉత్తర్వులు జారీచేసి యున్నారు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.14.07.2023న పై కోర్టునందు ఉదయం 10.30 గం॥ల తరువాత బహిరంగ వేలం జరుపుటకు నిర్దేశించి యున్నారు. కావున బహిరంగ వేలంలో పాల్గొనదలచినవారు చట్టరీత్యా చెల్లించవలసిన సొమ్ముతో వచ్చి పాల్గొన వచ్చును.

షెడ్యూలు

గుంటూరు జిల్లా తెనాలి.డి., పొన్నూరు సబ్-డి, పచ్చలతాడిపర్రు గ్రామ పంచాయతీ ఏరియా, డోర్ నెం.4-30 కవాట సంఖ్య సమీపమునగల పచ్చలతాడిపర్రు గ్రామ డి.నెం.184/24లో య 0.29 సెంట్లలో హరిజనవాడ గ్రామకంఠ మింజుమలె ఆస్తికి హద్దులు.
తూర్పు: పెరికల లోకయ్యగారి స్థలము హద్దు.
దక్షిణం: పెరికల ప్రసాదరావుగారి ఇల్లు హద్దు.
పడమర: దాసరి దయారత్నముగారి ఇల్లు హద్దు.
ఉత్తరం: సిమెంట్ రోడ్డు,

ఈ హద్దుల మధ్యగల చ.గ. 72 3/4 లకు సరియగు 59.649 చ.మీ.ల నివేశన స్థలము అందలి ఆర్.సి.సి దాబా ఇల్లు, ప్లింత్ ఏరియా 300 చదరపు అడుగులు,
డి.హెచ్.ఆర్. విలువ రు.3,00,000/-
అమీనా గారి విలువ:.3,50,000/-
వేలం తేది. 14.07.2023.
ఫర్ధర్ హియరింగ్ : 21.07.2023.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వట్టికూటి లీలాప్రసాద్, యం.ఎ., బి.యల్.,
అడ్వకేట్,
పొన్నూరు, సెల్: 9177443303.

చిలకలూరిపేట ధర్నాలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్, పాల్గొన్న నాయకులు

మాచర్లలో ధర్నా చేస్తున్న వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

విద్యుత్ భారాల రద్దు కోసం ధర్నాలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ట్రూ అప్ సర్దుబాటు చార్జీలు వసూలును నిలిపేయాలని, అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేశారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వీరేంద్రకు వినతి పత్రాన్ని ఇచ్చారు. ధర్నాకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ అధ్యక్షత వహించగా సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ల జేబులు నింపడానికి జనంపై విద్యుత్ భారాలు మోపుతున్నారని, వివిధ ఛార్జీల పేరుతో దాదాపు రూ.50 వేల కోట్ల భారం వేస్తున్నారని మండిపడ్డారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయాలన్నారు. ప్రజలకు నష్టం చేసే విధానాలను కేంద్రం తెస్తుంటే వాటిని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అమలు చేస్తోందని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు అందులో భాగమని చెప్పారు. ఉచిత విద్యుత్‌ను నీరుగార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టేందుకు ప్రభుత్వాలు యత్నిస్తున్నాయని మండిపడ్డారు. పాలకులు, కార్పొరేట్ సంస్థలు కుమ్మక్కై రూ.రెండుకు కొనాల్సిన యూనిట్‌ను రూ.10-12కు కొంటున్నారని, ఇటీవల హిందూజా కంపెనీకి రూ.1200 కోట్లు అదనపు చార్జీల పేరుతో ప్రభుత్వం చెల్లించిందని విమర్శించారు. ఈ విధానాల నుండి వెనక్కు తగ్గకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. అనంతరం ఇతర నాయకులు మాట్లాడారు. సిపిఐ ఏరియా కార్యదర్శి ఎన్.సుబ్బాయమ్మ, సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, నాయకులు ఎస్.బాబు, ఎం.విల్సన్, టి.ప్రతాప్‌రెడ్డి, శాంసన్, పి.భారతి, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి షేక్ జరినా సుల్తానా, లోక్‌సత్తా నాయకులు ఎం.భానుప్రసాద్, నవతరం పార్టీ అధ్యక్షులు ఆర్.సుబ్రమణ్యం, జనసేన నాయకులు టి.రాజారమేష్, వివిధ సంఘాల నాయకులు షేక్ అల్లాబక్షు, ఎ.మోహన్, టి.బాబురావు, సిహెచ్. నిర్మల, బి.భగత్ సింగ్, లలితకుమారి, ఎస్.లూథర్, బి.శేషయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో స్థానిక ఇఇ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. నాయకులు మాట్లాడుతూ మోడీ చెప్పుల్లో కాళ్లు పెట్టి జగన్ నడుస్తున్నారని విమర్శించారు. మోడీ ఆదేశాలతో విద్యుత్ ఛార్జీలను పెంచుతున్నారని, అదాని, అంబానిలకు కాంట్రాక్ట్‌లు ఇస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్ ఛార్జీలను తగ్గించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టరు వై.రామచంద్రారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులునాయక్, నాయకులు బి.మహేష్, సిపిఐ నాయకులు ఎం.బాబురావు పాల్గొన్నారు.

అమరావతిలో బిల్లుల దహనం

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలోని పాత లారీ ఆఫీస్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెపడంతోపాటు విద్యుత్ బిల్లులను దహనం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు.

తెల్లవారుజాము నుండే పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జిల్లాలో అర్హత కలిగిన 2,67,540 మంది పేదలకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ బాలునాయక్‌లు తెలిపారు. ప్రతినెలా 1న తెల్లవారు జామునే 5 గంటల నుంచి పెన్షన్ దారుని ఇంటికి వెళ్లి పంపిణీ చేయాలని వాలంటీర్లను ఆదేశించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా, మధ్యాహ్నానికే పంపిణీని పూర్తి చేయాలన్నారు. పింఛన్లలో వృద్ధాప్యం 1,45,679 మంది, చేనేత కార్మికులు 2,221 మంది, వికలాంగులు 31,412 మంది, వితంతువులు 63,105 మంది, కల్లు గీత కార్మికులు 307 మంది, అభయ హస్తం లబ్ధిదారులు 3,694 మంది, ట్రాన్స్ జెండర్స్ 54 మంది, మత్స్యకారులు 707 మంది, ఒంటరి మహిళలు 12,043 మంది, చర్మకారులు 3,913 మంది, డప్పు కళాకారులు 2,878 మంది, కళాకారులు 127 మంది, సైనిక్ వెల్ఫేర్ 10 మంది, డయాలసిస్ రోగులు 315 మంది, దీర్ఘకాలిక రోగులు 16,072 మంది ఉన్నట్లు వివరించారు. తల సేమియా రోగులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వాలంటీర్ల ద్వారా వెల్ఫేర్ అసిస్టెంట్లు పెన్షన్‌ను పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

పరామర్శలో ఉద్రిక్తత

ప్రెస్‌మీట్‌పై వైసిపి అభ్యంతరం, అడ్డుకున్న పోలీసులు

రహదారిపై ధర్నాకు దిగిన బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణానికి చెందిన టిడిపి నాయకులు సయ్యద్ ఆన్వర్‌బాషాను బుధవారం రాత్రి పోలీసులు హత్యాయత్నం కేసులో అరెస్టు చేసిన అంశం తెలిసిందే. ఆన్వర్‌పై అక్రమ కేసు బనాయించారని, అరెస్టు అన్యాయం అంటు శుక్రవారం ఆన్వర్‌బాషా కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, కార్యక్రమంలో నాయకులు కుర్రి శివారెడ్డి, కొమెర దుర్గారావు ఇతర నాయకులు శుక్రవారం ఆన్వర్ ఇంటికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం మసీద్ ఎదురుగా ఉన్న జెండా చెట్టు వద్ద మీడియాతో మాట్లాడేందుకు బ్రహ్మారెడ్డి బయలుదేరగా జెండా చెట్టు వద్దకు కొందరు వైసిపి నాయకులు వచ్చి ప్రెస్‌మీట్‌కు అంభ్యంతరం తెలిపారు. మరోవైపు బ్రహ్మారెడ్డిని పోలీసులు అడ్డుకుని ఆన్వర్‌బాషా ఇంటి వద్దే మీడియాతో మాట్లాడుకోవాలని సూచించారు. అయితే ఆన్వర్‌బాషా ఇంటి ప్రక్కన గల మరో బజారులో మరో వ్యక్తిని పరామర్శించేందుకు వచ్చిన బ్రహ్మారెడ్డిని పోలీసులు అక్కడే అడ్డుకున్నారు. దీంతో

బ్రహ్మారెడ్డి, టిడిపి శ్రేణులు రోడ్డుపై బైఠాయించి గంటపాటు ధర్నా చేశారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై విమర్శలు గుప్పించారు. ధర్నా అనంతరం జెండా చెట్టు సమీపంలోని వారి వాహనాల దగ్గరకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో బ్రహ్మారెడ్డి వాగ్వాదానికి దిగారు. సిఐ సమీముల్లా జోక్యం చేసుకుని రామాటాకీసు బజారు నుండి సెంటర్‌కు వెళ్లాలని సర్దిచెప్పారు.

బాధిత కుటుంబంతో మాట్లాడిన చంద్రబాబు

ఆక్రమ కేసులో అన్యాయంగా అరెస్టయిన టిడిపి నాయకులు సయ్యద్ ఆన్వర్‌బాషాకు న్యాయ సహాయం అందించి త్వరలోనే బయటకు తెస్తానని టిడిపి అధినేత చంద్రబాబునాయడు అన్నారు. ఓ కేసులో రిమాండ్‌కు వెళ్లిన ఆన్వర్‌బాషా కుటుంబాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పలువురు టిడిపి నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంలో బాషా కుటుంబీకులతో ఫోన్ ద్వారా చంద్రబాబు మాట్లాడారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అందుబాటులో బ్రహ్మారెడ్డి, ఇతర నాయకులు ఉంటారని ధైర్యం చెప్పారు. ఆరాచకాలు ఎంతో కాలం సాగవని, త్వరలోనే మంచి రోజులు వస్తాయని అన్నారు.

వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

సర్వే నివేదికపై సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - వినుకొండ : పట్టణంలోని వెన్నపూస వాగు కాలనీలో అక్రమ నిర్మాణాలకు సహకరించేలా, అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా మండల, మున్సిపల్ సర్వేయర్లు నివేదికలు ఇచ్చారని సిపిఎం నాయకులు మండిపడ్డారు. ఈ అంశంపై తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. సిపిఎం జిల్లా కె.హనుమంత్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెన్నపూస వాగు కాలనీలో సర్వేనెంబర్ 333లోని రెండు సెట్లలో రంజాన్‌బి నివాసం ఉంటున్నారని చెప్పారు. అయితే ఈ స్థలాలకు పక్కనే సర్వేనంబర్ 329లో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు పిడతల దేవదాసు, వైసిపి నాయకులు పిడతల అన్నబాబు, పిడతల వెంకటరత్నంకు స్థలాలు లేకున్నా ఉన్నట్లు వినుకొండ టౌన్ సర్వేయర్ శ్రీనివాసరావు ధ్రువపత్రాలు ఇచ్చారు. వాటిని ఆధారంగా చేసుకున్న అధికార పార్టీవారు పక్కనే ఉన్న రంజాన్ స్థలాన్నీ దౌర్జన్యంగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో అధికార పార్టీ నాయకులతో మండల, పట్టణ సర్వేయర్లు కుమ్మక్కు అయ్యారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై తాము ఇప్పటికే తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవాలని విమర్శించారు. ఇప్పటికైనా న్యాయం చేయాలన్నారు. ధర్నాలో తిరుమల లక్ష్మి, నాసర్‌బి, పాల్గొన్నారు.

కెసిపి ఉద్యోగి లక్ష్మయ్య దంపతులకు సన్మానం

ప్రజాశక్తి - మాచర్ల : స్థానిక కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీలో పని చేస్తు శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన నాదేళ్ల లక్ష్మయ్యను తోటి కార్మికులు, సిఐటియు నాయకులు సన్మానించారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులునాయక్ మాట్లాడుతూ లక్ష్మయ్య తాను పనిచేస్తూ, తనతో పని చేసే ఎందరో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడారని చెప్పారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఇదే తరహాలో ప్రజా పోరాటాల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.మహేష్, బి.వెంకటరావు, బత్తుల మహేష్, వై.సురేష్, వెంకటరత్నం పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఇసికి 7వ ర్యాంక్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : ప్రముఖ వార్తా సంస్థ ఇండియా టుడే దేశవ్యాప్తంగా నిర్వహించిన బెస్ట్ కాలేజస్ సర్వేలో స్థానిక కోటప్పకొండ రోడ్డులోని నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలకు రాష్ట్రంలోనే 7వ ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలగా గుర్తింపు లభించినట్లు సర్వే వర్గాలు వెల్లడించాయని కాలేజీ చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 246 ఇంజినీరింగ్ కళాశాలలు ఉత్తమ కళాశాలలుగా గుర్తింపు పొందగా తమ కాలేజీకి 7వ స్థానం రావడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన, వ్యక్తిగత పర్యవేక్షణ, బహుళజాతి కంపెనీల ప్రాంగణ ఎంపికలు, లేబరేటరీ సౌకర్యం, పారిశ్రామికంగా పర్యటనలు ఇలా అనేక రకాలుగా విద్యార్థులకు కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మంచి పేరు సాధించుకున్నామని పేర్కొన్నారు.

పెదకాకాని సబ్‌స్టేషన్ వద్ద నిరసనలో మాట్లాడుతున్న పాశం రామారావు

చేబ్రోలులో వినతి

గుంటూరులో ధర్నా చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు

కార్పొరేట్లకు లాభాలు..ప్రజలపై భారాలా..?

జిల్లాలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ఎదుట ధర్నాలో వామపక్ష పార్టీల నాయకులు


పెదకాకానిలో వినతి

పెదకాకాని : .పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని లేనిచో ఆందోళనను ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. పెదకాకాని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. 2014 నుండి 2019 వరకు విద్యుత్ ఉత్పత్తి కొనగోళ్ళలో వచ్చిన నష్టాలను ప్రస్తుతం విద్యుత్ బిల్లుల్లో కలిపి అదనపు భారాలు వేస్తున్నారన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉధ్యమించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా నిత్యజీవితావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగిపోయాయి. మరలా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణ చట్టం తెచ్చి రైతాంగానికి ఉచితంగా ఇస్తున్న విద్యుత్ రద్దు చేసి, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలను త్రిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు.సిపిఐ మండల కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే ఐక్యంగా ఉద్యమిస్తామన్నారు. అనంతరం సబ్‌స్టేషన్ ఎ.ఈ కి వినతిపత్రం ఇచ్చారు.కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి నన్నపనేని శివాజి, నాయకులు బి.సాంబయ్య, నీలాంబరం, కె.సత్యన్నారాయణ, సిపిఐ నాయకులు ఆర్.కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : విద్యుత్ అదనపు ఛార్జీలకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల విద్యుత్ భారాలను ప్రజలు మోయాల్సి వస్తుందన్నారు. విద్యుత్ అదనపు చార్జీలను, స్మార్ట్ మీటర్లను ఉపసంహరించు కోవాలని శుక్రవారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా వామపక్షాలు స్థానిక కొత్తపేట విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అసిస్టెంట్ ఇంజినీర్‌కు వినతిపత్రం అంద చేశారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు యు.గనిరాజు అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు నరసింహారావు, గనిరాజు, సిపిఐ (ఎంఎల్) నాయకులు కోటయ్య మాట్లాడారు. ప్రజలపై భారాలు మోపే విద్యుత్ సంస్కరణలను మిగతా రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నా, మన రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్నదని విమర్శించారు. విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారాలతో పాటు, రైతులకు, బలహీన వర్గాలకు ఇస్తున్న ఉచిత విద్యుత్‌కు కోతలు విధించే పరిస్థితి వస్తుందన్నారు. ప్రైవేట్ కంపెనీల నుంచి విద్యుత్తును, విదేశాల నుండి అదానీ బొగ్గును అత్యధిక ధరకు కొనుగోలు చేసి ఆ భారం ప్రజలపై మోపటం దుర్మార్గమని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు పెట్టడం వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండకపోగా రూ.13 వేల కోట్లు అదనపు భారం పడుతుందన్నారు. కావున ప్రజలు ఈ సంస్కరణలను వ్యతిరేకించాలన్నారు.పెంచిన చార్జీలను ఉపసంహరించు కోకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు కోటా మాల్యాద్రి, కృష్ణ,బి ముత్యాలరావు, ఎల్ అరుణ, నికల్సన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : మేడికొండూరు మండలం పేరేచర్ల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం విద్యుత్ అసిస్టెంట్ నాగారాజుకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు బి రామకృష్ణ, గుడిపాటి బాజీ, ఎస్ ఫైయాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : ఫిరంగిపురంలో విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ నుండి సొలస బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం విద్యుత్ జెఇ చంద్రశేఖర్‌కు వివిధ గ్రామాల నుండి సేకరించిన సంతకాలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి శ్రీనివాసరావు, నాయకులు షేక్ మస్తాన్‌వలి, జివి రావు, వై నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరిలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఫూట్ రోడ్‌లోని కరెంట్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ స్ చెంగయ్య, సీనియర్ నాయకులు జే వి రాఘవులు, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, వివి జవహర్లాల్, సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, జాలాది జాన్ బాబు, పి నాగేశ్వరావు తదతరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి రూరల్ మండలంలోని కాజా చిన్న కాకాని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, సిపిఎం నాయకులు బి కోటేశ్వరి, యన్. జి.బాబు వరప్రసాద్, కాజా శంకర్రావు, ఆళ్ల సాంబిరెడ్డి, సింహాద్రి సుమ, బి. సత్యమా రెడ్డి, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూరు గ్రామ సచివాలయం వద్ద సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పెరిగిన కరెంట్ బిల్లులను దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొసలి పకీరయ్య, జాలాది జాన్‌బాబు, ఉద్దంటి దుర్గారావు, కె ఈశ్వరరావు చిట్టేల జనార్ధనరావు, ఎర్రగుంట లక్ష్మయ్య గడ్డం అజయ్ కుమార్ పంతగాని మరియదాసు, వల్లభాపురపు సాంబశివరావు పులివర్తి ప్రసాదు, జి కష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

అదనపు ఛార్జీలు పేరుతో విద్యుత్ వినియోగదారులపై సర్దుబాటు ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలని వామపక్షాల ఆధ్వర్యంలో నులకపేట, మహానాడులోని విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు నిర్వహించారు. నులకపేటలో జరిగిన కార్యక్రమంలో వామపక్షాల నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, డి.చినదుర్గారావు. శౌరిబర్తులం, ప్రభాకర్, తులసమ్మ, యేషయ్య, ఎం.లీలమ్మ, ఎం.రామారావు, ఎస్ అనిల్, లక్ష్మణ్, కె ఆదినారాయన, ఎం చెన్నయ్య, మహానాడులో దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కొట్టె కరుణా కరరావు, డివి భాస్కరరెడ్డి, సోలా ముత్యాలరావు, కట్టా మేరి, వై.బర్నబస్, కె.ఉషారాణి, ఎం.రేణుక, ఎస్‌కె బాష ప్రభాకరరావు, కొండబాబు, యు.చిరంజీవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : తెనాలిలో చెంచుపేట విద్యుత్ శాఖ కార్యాలయం ఎదట వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె బాబు ప్రసాద్, షేక్ హుస్సేన్ వలి, బాలస్వామి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చేబ్రోలు : సిపిఎం ఆధ్వర్యంలో చేబ్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం జెఇకి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయణ , నాయకులు ఆదిశేషు, చౌడయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు: పొన్నూరులో విద్యుత్ ఎఇకి సిఐటియు నాయకులు నిమ్మకూరి రమేష్ బాబు, ఆంజనేయులు, రాజేష్ తదితరులు వినతి పత్రం ఇచ్చారు.

మంగళగిరిలో

మహానాడులో

నులకలపేటలో

చినకాకానిలో

ఆత్మకూరులో

ఫిరంగిపురంలో

తెనాలిలో

మేడికొండూరులో

పొన్నూరులో

బాలకార్మికుల గుర్తింపుపై సిఐడి దృష్టి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించేందుకు సిఐడి అధికారులు చేపట్టిన ఆపరేషన్ స్వేచ్ఛ ఫేజ్ టు ముగింపు సమావేశం శుక్రవారం గుంటూరు సిఐడి కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ చైర్మన్ కేసలి అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రెండు దశల్లో చేపట్టిన కార్యాక్రమాల వివరాలను వెల్లడించారు. జూన్ 26 వరకు ఉన్న డేటా ప్రకారము రెస్కె చేసిన 594 పిల్లలను వారి తల్లి తండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి అప్పగించారు. 160 మంది పిల్లలను చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్‌కు పంపారు. ఈ సందర్భంగా చైర్మన్ అప్పారావు వివిధ శాఖల వారిని అభినందించారు. ఆపరేషన్ స్వేచ్ఛ రెండుదశల కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించినందుకు సిఐడి ఎస్‌పి కె.వి.జి.సరిత ప్రత్యేకంగా అభినందించారు. సరిత మాట్లాడుతూ ఆపరేషన్ స్వేచ్ఛను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అన్ని శాఖల సమన్వయం తో ఇంకా మంచి కార్యక్రమం రూపొందించి మహిళల కోసం బాల బాలికల కోసం సిఐడి కృషి చేస్తుందన్నారు. కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఎ.గణేష్ మాట్లాడుతూ ఆపరేషన్ స్వేచ్ఛ తమ శాఖ విశేషమైన కృషి చేసిందన్నారు. కార్మికశాఖ కమిషనర్ ఎం.వి.శేషగిరిబాబు ప్రోత్సాహాన్ని అందించడమే కాకుండా, ప్రతి జిల్లా కార్మిక శాఖ వారికి లక్ష రూపాయలు మంజురు చేశారని తెలిపారు. డ్రాప్ అవుట్స్ పిల్లలను, నిరక్షరాస్యులును గుర్తించి వారికి మరల చదువుకునే అవకాసం కల్పిస్తామని సమగ్ర శిక్ష కన్సల్టెంట్ గీత తెలిపారు. గుంటూరు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రమీల మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలకు రిస్క్ చేసి చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్లో జాయిన్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా బాలిక సంరక్షణ అధికారి దుర్గ మాట్లాడుతూ గుర్తించిన బాలకార్మికుల పిల్లలకు సంబంధించి బాల స్వరాజ్ పోర్టల్‌లో పొందుపరుస్తున్నట్టు తెలిపారు. మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి బేబీ రాణి మాట్లాడుతూ తల్లి లేదా తండ్రి మాత్రమేఉన్న పిల్లలు తల్లిదండ్రులు లేని పిల్లలు ఎక్కువగా బాల కార్మికులుగా మారుతున్నారని వీరికి చదువుకునే అవకాశంకల్పించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో బచ్పన్ బచావో ఆందోళన స్టేట్ కోఆర్డినేటర్ (బి.బి.ఎ) శ్రీ తిరుపతిరావు ,చంద్రశేఖర్ గార్లు సి ఆర్ ఏ ఎఫ్ ప్రోగ్రాం డైరెక్టర్ శ్రీ ఫ్రాన్సిస్ తంబి ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధి నవీన్ మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రజాప్రతినిధుల అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా ప్రతినిధుల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలను సంబంధిత విభాగాధిపతులే ప్రత్యక్ష్య ంగా పరిశీలించి పరిష్కారా నికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ ఛాంబర్‌లో నగరంలోని కార్పొరేటర్లతో వార్డుల్లో అభివద్ధి పనులు, స్థానిక సమస్యల పై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై ఉంటారని, వారు గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారం, నగర సమగ్రాభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం స్పందన, ప్రతి రోజు వార్డు సచివాలయాల్లో మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు ప్రజా స్పందన నిర్వహిస్తున్నామన్నారు. వార్డుల్లో మౌలిక వసతులు, అభివద్ధి పనులపై కార్పొరేటర్లు కూడా కమిషనర్ తో చర్చించడానికి ప్రత్యేక సమయం కావాలని కోరి ఉన్నందున ప్రతి శుక్రవారం కార్పొరేటర్లు తమ వార్డ్ సంబందించిన అంశాలు చర్చించేందుకు అవకాశం ఉందన్నారు. మిగిలిన రోజుల్లో కూడా కార్పొరేటర్లు తమ డివిజన్‌లోని సమస్యలను వాట్సాప్‌లో తెలిపినా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కూరగాయల ధరల మోత!

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. వీటికి తోడుగా కూరగాయల ధరలు ఇదే బాట పట్టాయి. 'ఏమి తినాలో.. ఏమి కొనాలో అర్థం కావడం లేదు' అని సామాన్యప్రజలు చెబుతున్నారు.

చిలకలూరిపేట మార్కెట్‌లో నాలుగు రోజుల క్రితం ఉన్న కూరగాయల ధరలకు శనివారం నాటి ధరలకు పోల్చితే చాలా వ్యత్యాసం కన బడుతోంది. రూ.20 నుంచి రూ.49కు పెరిగిన కిలో టమోట ప్రస్తుత ధర రూ. 100. అదే విధంగా రూ.85 పలికిన కిలో మిరప కాయల ధర రూ.120, సొరకాయ రూ.10 నుంచి రూ.40కు చేరింది. కిలో చొప్పున దొండ కాయలు రూ.35 నుంచి రూ.70కు, బెండకాయలు రూ.45 నుంచి రూ.60కు, దోసకాయలు రూ.30 నుంచి రూ.60కు, బీన్స్ రూ.50 నుంచి రూ.80కు, కాకరకాయలు రూ.50 నుంచి రూ.70కు, బంగాళ దుంపలు రూ.30 నుంచి రూ.50 కు, మునక్కాయలు రూ.35 నుంచి రూ.50కు, వంకాయలు రూ.40కు, గోంగూర, తోటకూర ఒక్కొక్క కట్ట రూ. 5 నుం చి ప్రస్తుతం రూ.15కు పెరిగింది. ఆఖరుకు ఒక్కో కొత్తిమీర కట్ట రూ. 30గా ఉంది. కోడిగుడ్డు రూ.3 నుంచి రూ.5.50/ 6.00 పలుకుతోంది. ఇక, నాటుకోడి గుడ్డు ధర అయితే వారం రోజుల క్రితం రూ. 15 కాగా, ప్రస్తుతం రూ.25. చికెన్ కొందామంటే కిలో రూ.240 చెబుతున్నారు.

ప్రభుత్వం పూనుకోవాలి

ఐద్వా మహిళ సంఘం పట్టణ కార్యదర్శి పి.భారతి మాట్లాడుతూ ఈ పెరిగిన ధరలో పేదలు, నిరుపేదలు బతక లేక పోతున్నారన్నారు. సరిగ్గా పనుల్లేక ఒకవైపు బాధ పడుతుంటే మరోపక్క పెరిగిన ధరలతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ప్రభుత్వం పూనుకొని తక్షణమే కూరగాయలు,నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్ ధరలు తగ్గించాలని కోరారు.

పాత పెన్షన్ విధానం కొనసాగించండి

ప్రజాశక్తి - రెంటచింతల

సిపిఎస్ పింఛన్ విధానం రద్దు చేసి పాత పింఛను యధాతథంగా అమలు చేయాలని యుటిఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాజ కుమార్ మాట్లాడుతూ జీవో నెంబర్ 117 వల్ల రాష్ట్రంలోనే వేల పాఠశాలలు మూసివేసే పరిస్థితి వస్తుందని, అధిక సంఖ్యలో ఎస్జీటీ పోస్టులు రద్దయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు ఉపాధ్యాయు లకు బోధనేతర పనుల నుంచి మినహాయింపు ఇస్తామన్న విద్యామంత్రి హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో యుటి ఎఫ్ గౌరవాధ్యక్షురాలు డాక్టర్ ఎంబి చిన్నమ్మ ఓర్సు, సాగర్ బాబు, నాసరయ్య, లింగారెడ్డి, రామాచారి తదితరులు పాల్గొన్నారు

బివికెఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక కట్టక్రిందబజార్‌లోని బొల్లా వెంకట కోటయ్య సత్యవతి ఫౌండేషన్ (బివికెఎస్ ఫౌండేషన్) ఆఫీస్ వద్ద శుక్ర వారం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో ఎం.చంద్ర మోహన్, ఎం. శ్రీను, ఎన్. శ్రీను ప్రసం గిస్తూ తమ మిత్రులు శ్రీనివాసరావు, రమేష్ బాబు, ఫౌం డేషన్ ద్వారా పేదలకు ప్రతి శుక్రవారం అన్నదానం చేస్తుం డటం తమకు సంతోషంగా ఉందని, తమ వంతు సహాయ సహకారాలు ఈ ఫౌండేషన్‌కు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు బి.శ్రీనివాసరావు, ఫౌండేషన్ అధ్యక్షులు బి.రమేష్ బాబు, వై.శ్రీనివాసరావు, శ్రీకాంత్, శివయాదవ్, పి.పోతురాజు,నరేంద్ర,లింగా శ్రీను, నాగరాజు,బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న వాసవి గ్రేటర్ క్లబ్ ప్రతినిధులు

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వాసవి గ్రేటర్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ రీజియన్ చైర్మన్ పి.ప్రకాశరావు అన్నారు. పల్నాడు జిల్లా వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన నరసరావుపేటలో పర్యటించారు. స్థానిక సత్తెన పల్లి రోడ్ లోని వాసవి కళ్యాణ మండపంలో వినుకొండ మండలం పాతగోకనకొండకి చెందిన 6వ తరగతి పేద విద్యార్థి కొప్పురావూరి భాస్కర్ కు క్లబ్ సభ్యుల సహకారంతో రూ. 24.5 వేలు ఆర్థిక సాయం గా అందజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ కోటేశ్వరావు, ట్రెజరర్ శేషగిరిరావు, రీజియన్ సెక్రెటరీ టి.నాగరాజు, ఎవి సీతారామయ్య, కెకె విశ్వనాథం, పొట్టి హనుమంతరావు, ఎం.చిరంజీవి, పి.కృష్ణ, సోము సాయి, ఎ.ప్రసన్న, మణి తేజ పాల్గొన్నారు.

కెమికల్ ఫ్యాక్టరీలను వెంటనే మూసివేయండి

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలో ఉన్న రసాయన కర్మగారాలు కెమికల్ ప్లాంట్ వలన గాలి నీరు కలుషితమై ప్రజలు ఇబ్బంది పడు తున్నారని వాటిని వెంటనే మూసి వేయాలని 14 వ వార్డు కౌన్సిలర్ షేక్ షరీఫ్ కోరారు. శనివారం జరిగిన మం డల పరిషత్ సమావేశంలో చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా షరీఫ్ మాటా డుతూ మండలంలో ఆరు కెమికల్ ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఇరికేపల్లి, నడికుడి, గామాలపాడు, దుర్గ భవాని కాలనీ వాసులు, సిపిఐ కాలనీ వాసులు, నారాయణపురంలోని ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఫ్యాక్ట రీల నుండి వచ్చే వ్యర్థాలు భూమిలో నీటిని కలుషితం చేసు న్నాయని, పొగ కారణంగా అనారోగ్యం పాలవుతున్నా రని అన్నారు. ఈ నీటిని ప్రజలు తాగ డం వల్ల ఆరోగ్య సమ స్యలతో బాధపడు తున్నారన్నారు. గతంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశామని, కర్మాగారా లకు తాళాలు వేసిన యధేశ్చగా నడి పిస్తు న్నారని కౌన్సిలర్ మండిపడ్డారు. ఆయా కర్మాగారాలను వెంటనే మూసి వేసి ప్రజలు అనారోగ్యం బారినపడ కుండా చూడాలని కోరారు.

చైర్ పర్సన్ కె.సుబ్బమ్మకు వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్ షేక్ షరీఫ్

వృత్తిలో రాణించడం ద్వారానే గుర్తింపు

ప్రజాశక్తి-పెదకూరపాడు

ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో రాణించడం ద్వారానే గుర్తింపు వస్తుందని పెదకూరపాడు సిహెచ్‌సి వైద్యులు రవికిరణ్ అన్నారు. శుక్రవారం స్టాఫ్ నర్సులు సంజయ్ అంజలి లక్ష్మీ విజయ్ కుమారి తో పాటు ఆఫీస్ అసిస్టెంట్ శ్యామల వేర్వేరు ప్రాంతాలకు బదిలీ అయ్యారు. బదిలీ అయిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

నూతన భోజనశాల ప్రారంభం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

భాష్యం ప్రవీణ్ ఆర్థిక ప్రోత్సహంతో పేదలకు నూతన ఉచిత భోజనశాలను శుక్రవారం ఉదయం రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి డి.సాంబశివరావు ప్రారంభిం చారు. నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఉచిత భోజ నమే కాక ఆర్థిక సాయం అందిస్తున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వై.వెంకటరామిరెడ్డి ,మాజీ సర్పంచ్ ఎన్. పూర్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ కె. సదాశివరావు, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నారా ఫౌండేషన్ ఆర్థికసాయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నారా ఫౌండేషన్ సభ్యులు స్థానిక సుభానినగర్ లో నివాసి పఠాన్ కరిముల్లాకి ఆర్థికసాయం కింద రూ. 10, 000 శుక్రవారం అందించారు. అనారోగ్యంతో బాధ పడు తున్న టైలర్ పఠాన్ కరిముల్లాకు వైద్య ఖర్చుల నిమిత్తం ఈ మొత్తాన్ని అందజేసినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో నారా ఫౌండేషన్ సభ్యులు షేక్ అబ్దుల్, మజీద్ జిల్లా తెలుగు యువత కార్యదర్శి, టిడిపి మాజీ కౌన్సిలర్లు జి.కోటేశ్వరరావు, డి.వెంకటరత్నం, జి.మోహన్, డి.కోటేశ్వరరావు, పండు శ్రీను, కె.వసంత్, సిహెచ్ సురేష్, జి. వెంకట్, భక్త వత్సలం పాల్గొన్నారు.

నేటి నుండి 'అమ్మ కోసం'

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

చింతలపూడి ఛారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శనివారం నుండి అమ్మ కోసం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చింతల పూడి బ్రదర్స్ (ఎన్నారై చింతల పూడి శ్రీనివాసరావు, డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి) శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పల్నాడు హాస్పి టల్స్ లో డెలివరీ అయిన గర్భిణీలకు సంక్షేమ ఫలాలను, యాక్సి డెంటల్, మెడికల్ కార్డుల ద్వారా తమ సంస్థ అందిస్తునట్లు పేర్కొన్నారు.

యాక్సిడెంటల్ ఇన్సూ రెన్స్ కింద రూ.10 లక్షలు, యాక్సిడెంటల్ మెడికల్ ఇన్సూరెన్స్ కింద ఏ హాస్పి టల్ లోనైనా ఇన్ పేషెంట్ కి రూ.60 వేలు, అవుట్ పేషెంట్ కి రూ.30 వేలు వరకు ప్రయో జనం కల్పిస్తున్నామని, పిల్లల చదువు కోసం లక్ష రూపా యలు, కుటుంబ ఆసరా కోసం రూ.25 వేలు ఇచ్చి అం డగా నిలబడతామని తెలిపారు. మరిన్ని వివరాలకు 7298883222 నంబర్‌లో సంప్రదిం చాలని కోరారు.

నేటి నుంచి పిడుగురాళ్లలో 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు పట్టణంలో శనివారం నుండి జగనన్న సురక్ష క్యాంపు ప్రారంభమవు తుందని పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక 1,17,11,12 సచివాలయల పరిధిలో ఉన్న వార్డుల్లో జగనన్న సురక్ష కార్య క్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా సచి వాలయాల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను వెంటనే పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.

ఓటర్ల జాబితాను పక్కాగా పరిశీలించండి

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని అన్ని గ్రామాల ఓటర్ల జాబితాలో ఎటు వంటి లోపాలు లేకుండా పక్కాగా పరిశీలించాలని తహ శీల్దార్ పుల్లారావు ఆదేశించారు. శుక్రవారం బిఎల్ ఓ ల తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు. వాలంటీర్లను ఓటర్ల జాబితా ప్రక్రియలో విని యోగించవద్దని, ప్రతి కుటుంబంలో ఉండే ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రాల్లో ఉండేటట్లు చర్యలు చేపట్టాలని సూచిం చారు. మండలం మొత్తం 11 గ్రామాల్లో 40011 ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజారావు, కాంతా రావు, విఆర్వోలు రామకృష్ణ,నాసరరెడ్డి పాల్గొన్నారు.

ఆగస్టు 7న ఒబిసి జాతీయ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-అమరావతి

బీపీ మండల్ నివేదికను పార్లమెంటులో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 7న తిరుపతిలో జరిగే ఓ బి సి జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన. శంకర రావు పిలుపునిచ్చారు. జాతీయ మహాసభ విజయవంతంలో భాగంగా శుక్రవారం పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన అమరావతిలో పలు బీసీ సంఘాల నాయకులతో విలేకరుల సమావేశాన్ని నిర్వహిం చారు. సమావేశంలో శంకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 175 నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో కమిటీ లను అతి త్వరలోనే ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవి ష్యత్ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.

అల్యూమినియం కార్మికుల జీతాలు పెంచండి

ప్రజాశక్తి-గుంటూరు

యజమానులకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు, కార్మికులు

గుంటూరు ఆటో నగర్‌లోని అరుణ్ మెటల్ ,విజయదుర్గా మెటల్, గార్లపాటి మెటల్, భార్గవ మెటల్ అల్యూమినియం కంపెనీలలో పని చేస్తున్న కార్మికులకు జీతాలు, కూలి రేట్లు పెంచాలని కోరుతూ యజమానులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ పాత ఒప్పందం మే నెలలో ముగిసిందని, కొత్త జీతాలు, కూలిరేట్ల ఒప్పందం చేయాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, కార్మికుల జీతాలు మాత్రం పెంచకుండా, పాత రేట్లే అమలు చేస్తామంటే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. అలాగే అదేవిధంగా కంపెనీలో పనిచేసే కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలైన పిఎఫ్, ఈఎస్ఐ అమలు కావట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా సరే యజమానులు చొరవ చూపి వెంటనే జీతాలు, కూలి రేట్లు పెంచాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సాంబశివరావు, సిహెచ్ శ్రీనివాస రావు, కోశాధికారి దయానందం, కార్మికులు పాల్గొన్నారు.

భూగర్భ జల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి - మేడికొండూరు

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ కోటా శ్రీనివాస్

భూగర్భ జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎన్ ఆర్ ఐ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపాల్ కోట శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని విశదల అడ్డరోడ్డు వద్ద గల ఎన్నారై ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 'వాన నీటిని ఒడిసి పట్టండి-నీటి పరిరక్షణ'పై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. భారత ప్రభుత్వము, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర గుంటూరు, పేస్ సొసైటీ, జాతీయ జలశక్తి మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ నీటి పొదుపుపై ప్రతి ఒక్కరూ తమ వంతు ప్రయత్నాలు చేయాలని సూచించారు. 'నీటి పొదుపు, 'భూగర్భ జల పరిరక్షణ' అనే అంశాలపై జరిగిన వ్యాసరచన పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి విద్యా ర్థినీ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.రవికుమార్, పేస్ సొసైటీ ఫౌండర్ ప్రెసి డెంట్ జి. శిరీష, సెక్రటరీ పారుపల్లి రమేష్ పాల్గొన్నారు.

సంగీత కళాకారుడు సుబ్బారావు మృతి

ప్రజాశక్తి-మంగళగిరి

ప్రముఖ సంగీత కళాకారుడు, మంగళగిరికి చెందిన రాయపూడి సుబ్బారావు (65) సంవత్సరాలు శుక్రవారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సుబ్బారావు మృతిపై సిపిఎం పట్టణ నాయకులు మున్నంగి చలపతిరావు సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అక్రమ కేసులు రద్దు చేయాలి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ఆంధ్రప్రదేశ్‌లోని మేధావులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజా సంఘాలు, రచయితలు, కవులు కళాకారులు, మహిళా సంఘాలు, హక్కుల సంఘాలు, విద్యార్థి సంఘాల నాయ కులపై ఆయా ప్రభుత్వాల ఆదేశాలతో పోలీ సులు నమోదు చేసిన అక్రమ కేసులు రద్దు చేయాలని ఉపా రద్దు పోరాట కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం పొన్నూరులోని ఐలాండ్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు.

దోమల నియంత్రణకు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-తెనాలి

దోమల వృద్ధిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్నంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి సిహెచ్ లక్ష్మీసుధ చెప్పారు. కొల్లిపర మండలం మున్నంగిలో ఫ్రై డే- డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.

పారిశుధ్య కార్మికులకు పని భారం తగ్గించండి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లిలో పారిశుధ్య కార్మికుల గ్రూపు సమావేశం

తాడేపల్లి పట్టణంలో పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలకు అనుగుణంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని, దీని వల్ల ప్రస్తుత పారిశుధ్య కార్మికులపై పని భారం తగ్గించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని కృష్ణుని గుడి వద్ద పారిశుధ్య కార్మికుల గ్రూపు మీటింగ్ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ మూడు అకౌంట్లుగా ఉన్న కార్మికుల పిఎఫ్‌ను ఒకే అకౌంట్‌గా మార్చాలన్నారు. నులకపేటలో జరిగిన సమావేశంలో సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితులకు కార్మికులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.వెంగమ్మ, జి.కొండయ్య, ఎం.కామాక్షి, కె.సియోన్, సతీష్, శ్రీను, సంతోషం, రాంబాబు, అనూష, లక్ష్మి, నాని తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్య పరిష్కరించకుంటే సమ్మెలోకి..

ప్రజాశక్తి -మేడికొండూరు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు లక్ష్మణ్

మేడికొండూరు మండల సిఐటియు సంఘ బాడీ సమావేశము శుక్రవారం రాత్రి పేరేచర్ల లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా సిఐటి నాయకులు లక్ష్మణ్ పాల్గొన్నారు. ప్రత్యేక అజెండాగా గత 11 రోజుల నుండి కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం కంపెనీ దగ్గర చేపడుతున్న నిరసన అంశాలపై చర్చించారు. ప్రధానంగా కంపెనీ యాజమాన్యం కార్మికుల సమస్యల పరిష్కరించకుంటే సమ్మె ఉధతం చేస్తామని కంపెనీ యాజమాన్యానికి లేఖ పంపడం జరిగింది. దీనిపై స్పందించిన కంపెనీ యాజమాన్యం శనివారం చర్చలకు రావాలని తెలిపింది. కంపెనీలో పని చేసే ఆఫీస్ బేరర్లు మాత్రమే ఈ చర్చలకు హాజరై కంపెనీ యాజమాన్యంతో మాట్లాడేలా సిఐటియు సమావేశం బాడీ తీర్మానం చేసింది. చర్చలు విఫలమైతే సమ్మె తప్పదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సిఐటియు నాయకులు షేక్ బాషా, మండల సిపిఎం కార్యదర్శి బి.రామకృష్ణ, పలువురు ప్రజా సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

11వ రోజు కొనసాగిన నిరసన

మండలంలోని పేరేచర్ల నికో ఆగ్రో ఆయిల్ కంపెనీ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి వెళ్తామని యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి ఎస్ ఏం భాషా స్పష్టం చేశారు. శుక్రవారం కంపెనీ వద్ద సమ్మె డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పి.శౌరి రాజు, సోహెబ్, ఎస్ సంగీతరావు, పి జోసెఫ్, బి నాగరాజు, నయూబ్, రహమతుల్లా, వి స్వామి, కే శ్రీనివాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి-తెనాలి

అర్బన్ మార్కెట్‌ను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ ఖలేదా నశీం

మెప్మా పరిధిలో బ్యాంకుల నుంచి రుణాలు పొందిన పొదుపు మహిళలు తయారు చేసే వివిధ ఉత్పత్తుల విక్రయం నిమిత్తం మెప్మా సిటి మిషన్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌కు విశేష స్పందన లభించింది. మెప్మా ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ సయ్యద్ ఖలేదా నశీం పరిశీలించారు. పొదుపు సంఘాల మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొదుపు మహిళలు బ్యాంకుల నుంచి రుణాలు పొంది స్వయం ఉపాధి కోసం రకరకాల వస్తువులు తయారు చేస్తున్నారని, వాటి మార్కెటింగ్ కోసం మెప్మా రాష్ట్ర మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి ఆదేశాల మేరకు మూడు నెలలకోసారి మెప్మా ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు అర్బన్ మార్కెట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళలు తయారు చేసిన పచ్చళ్లు, తినుబండారాలు, అప్పడాలు, ఒడియాలు, కుట్లు, అల్లికలు తదితరాలను ప్రదర్శనలో ఉంచారు. కార్యక్రమంలో సిఎంఎంవోలు మాధవరావు, అరుణకుమారి, సివోలు, ఆర్పీలు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - తాడికొండ

పార్టీలకతీతంగా అభివద్ధి పనులను చేపట్టడం జరిగిందని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు పొన్నెకల్లు గ్రామంలోని రాజీవ్ కాలనీలో శుక్రవారం గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులనుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ శ్మశాన వాటిక వద్ద కల్వర్టు నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు ఐదు లక్షలు కేటాయించగా కల్వర్టుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నూకతోటి మేరెమ్మ ఎంపిటిసీలు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.ఫొటో2

గంజి చిరంజీవిపై టిడిపి నాయకులు ఫైర్

ప్రజాశక్తి-మంగళగిరి

రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై కర్నూలు జిల్లాలో చేసిన గంజి చిరంజీవి వ్యాఖ్యలను శుక్రవారం మంగళగిరి నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో జరిగిన టిడిపి పద్మశాలి సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. గత ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ గా గంజి చిరంజీవి చేసిన అవినీతి వలన నారా లోకేష్ ఓడిపోయారని అన్నారు. టిడిపి పద్మశాలి సంఘం నాయకులు ఎన్.అబద్దయ్య, కె.శ్రీనివాసరావు, టి.జానకి దేవి, దామర్ల రాజు, ఎ.ఎంకమ్మరావు, పి.బాపనయ్య పాల్గొన్నారు.

జెసిఎస్ కన్వీనర్‌గా డేవిడ్‌రాజు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణ సచివాలయ కన్వీనర్లు, గహసారథుల జెసిఎస్ కన్వీనర్‌గా వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులముడి డేవిడ్‌రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా డేవిడ్‌రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి, పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

యునెస్కో తో కెల్‌యు ఎంఒయు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

యునెస్కో తో తాము అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు కెఎల్ డీమ్డ్ టుబి యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్జీఓల సహకారంతో అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తూ, మహిళలపై జరుగుతున్న వివిధ పరిణామాలపైన పరిశోధన చేస్తున్న మార్తా ఫెరల్ పౌండేషన్ అద్వర్యంలో ఈ అవగాహనా ఒప్పందం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మార్తా ఫెరల్ పౌండేషన్ డైరెక్టర్ నందితా ప్రధాన్ బట్ తో కలిసి రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావులు శుక్రవారం సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-తాడేపల్లి

డాక్టర్స్ డే సందర్భంగా శనివారం బైపాస్‌రోడ్డులోని అమరావతి ప్లే స్కూల్లో పిల్లలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ కానూరి స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ పిల్లల డాక్టర్లు ఈ వైద్యశిబిరంలో పాల్గొని వైద్య సేవలందిస్తారని ఆమె తెలిపారు.

ముగిసిన మలేరియా మాసోత్సవాలు

ప్రజాశక్తి-తెనాలి

మలేరియా యూనిట్ ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవాల ముగింపు ర్యాలీ శుక్రవారం పట్టణంలో నిర్వహిచారు. స్థానిక ఐతానగర్‌లోని 45.46.47 సచివాలయాల సిబ్బందితో కలిసి నిర్వహించిన ర్యాలీలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్ ఉమాకాంత్,అసిస్టెంట్ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి మాట్లాడారు.

విద్యార్థినులకు సైకిళ్ళు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్‌లో 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థినులకు శుక్రవారం సైకిళ్ళు పంపిణీ చేశారు. సమీప గ్రామాలైన తేలప్రోలు, కఠెవరం, నేలపాడు గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థినుల సౌకర్యార్థం లైన్స్ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిళ్ళను మండల విద్యాధికారి ఎం.లక్ష్మినారాయణ అధ్యక్షతన వార్డు కౌన్సిలర్ గెడ్డటి సురేంద్ర పంపిణీ చేశారు.

కొబ్బరి మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు మండలం మామిళ్ళపల్లిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెనాలి నీలాంబరం, దుగ్గిరాల మోజేష్ సహకారంతో కొబ్బరి మొక్కలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా సర్పంచ్ జె. యానాదిరావు మాట్లాడారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి

జలధార పేరుతో నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంచినీటి కష్టాలు తీరుస్తున్నట్లు శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్ అన్నారు. శుక్రవారం జలధార పేరుతో తాడేపల్లి పట్టణంలోని రన్నింగ్ రూమ్ సెంటర్‌లో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ఎం.అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి టి.జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టుపై నిరసన

టిడిపి మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉండవల్లి సెంటర్‌లో నిరసన తెలిపారు. మాచర్లలో సయ్యర్ అన్వర్ బాషా అక్రమ అరెస్టును నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్ మాట్లాడుతూ మైనార్టీలపై జగన్ ప్రభుత్వం కక్ష కట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.మహాలక్ష్మి, తోట సాంబశివరావు, డి.సుందరరావుయాదవ్, కాండ్రు శ్రీనివాసరావు, జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా కిరణ్

ఉద్యోగ విరమణ చేసిన ప్రభావతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ వై కిరణ్ కుమార్ శుక్రవారం సాయంత్రం ఉద్యోగ భాధ్యతలు స్వేకరించారు. డాక్టర్ ప్రభావతి ఉద్యోగ విరమణ చేయడంతో కిరణ్‌కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు నవ్వుతు వెళ్లే విధంగా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తానని, అన్నీ విభాగాల్లో వైద్యులు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటానని అయన స్పష్టం చేశారు. సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ ప్రభావతి లకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. నాట్కో వైస్ ప్రెసిడెంట్ నన్నపనేని సదాశివరావు, కో ఆర్డినేటర్ అశోక్ కుమార్ ప్రత్యేకంగా నూతన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కిరణ్ కుమార్ ను అభినందించారు.

నేటి నుండి రైతు బజార్లలో సబ్సిడీపై టమాటాలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఆదేశాలతో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో మదనపల్లి మార్కెట్ నుండి టామాలను కొనుగోలు చేసి, సబ్సిడీపై కిలో రూ.50లకు వినియోగదారులకు జిల్లాలోని అన్ని రైతు బాజార్లలో జులై 1 నుండి విక్రయిస్తున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి తెలిపారు. ఈమేరకు శుక్రవారం చుట్టుగుంట రైతు బజారులో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ టమాలను రూ.50లకు జెసి అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ మార్కెటింగ్ సంచాలకులు పి.లావణ్య, వినియోగదారులు పాల్గొన్నారు.

నేటి నుంచి టిడిపి బస్సు యాత్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో శనివారంనుంచి జరగబోయే బస్సు యాత్రను జయప్రదం చెయ్యాలని జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ పిలుపునిచ్చారు. యువత విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు ప్రజానీకం పెద్దసంఖ్యలో పాల్గొని భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రకు జయప్రదం చెయ్యాలని బస్సుయాత్రలో పంపిణి చెయ్యబోయే కరపత్రాలను శుక్రవారం గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కష్ణ ,46వ డివిజన్ కార్పొరేటర్ నుకవరపు బాలాజి ,రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ , మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిది కె ఎమ్ హుస్సేన్ ,ఐటీడీపి రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు ,పార్టీ నాయకులు అనుబంధ సంఘాలతో కలసి విడుదల చెసి యాత్ర వివరాలను వెల్లడించారు.

9న ఫ్యాప్టో జిల్లా సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఈనెల 9వ తేదీన గుంటూరులో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) గుంటూరు జిల్లా చైర్మన్ యం.కళాధర్ తెలిపారు. శుక్రవారం ఉమ్మడి గుంటూరు జిల్లా ఫ్యాప్టో సభ్య సంఘాల సమావేశం స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. పిఆర్‌సి, ఓపిఎస్ బకాయిలు, పెన్షన్లు తదితర సమస్యల పరిష్కారానికి జరుగుతున్న సదస్సు ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. పల్నాడు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ సంపత్ మాట్లాడుతూ ఉపాధ్యాయులపై తనిఖీల పేరుతో దాడి చేయటం సరైంది కాదని అన్నారు. నాయకులు డి.పెద్దబాబు మాట్లాడుతూ జిపిఎస్‌ను అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు కె.బసవలింగారావు మాట్లాడుతూ పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలని, బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేంలో ఫ్యాప్టో కార్యదర్శి వేళాంగిణిరాజు, నాయకులు ఎండి ఖలీద్, ఎం.శ్రీనివాసరావు, సిహెచ్.ఆదినారాయణ, వి.ప్రసాద్, కె.శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వరరావు, ఎం.గురుబ్రహ్మం పాల్గొన్నారు.

సదస్సు జయప్రదం కోరుతూ అభివాదం చేస్తున్న ఫ్యాప్టో నాయకులు